THE ANDHRA PATRIKA - MADRAS.

6 పేజీలు వెల 1 అణా

ప్రాంతీయ భాషలకు ఒకే లిపి ఉండటం మంచిది: గవర్నరు శ్రీ ప్రకాశ సలహా
—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

318 కిలం

తిరుపతిలో అన్నమాచార్యుల పేరిట సంగీత కళాశాల స్థాపించమని గోపాలరెడ్డిగారిసూచన
—6 వ పేజీ

Regd. No. M 1118 సంపుటం 40 సంచిక 14 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారము 15-4-1953

రాజధానిహైకోర్టులవిషయమైఏకకలంఠేశాసనసభ్యులనిర్ణయం

"యుద్ధప్రమాదాన్ని తగ్గించే ఏ ప్రతిపాదనలనైనా ఆదరించాలి"

చైనా కొత్తసూచనలపై ప్రధానమంత్రిప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 13 ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సంకటస్థితిని శాంతిగా సర్దుబాటు చేయడానికి రష్యా, చైనాలు అవలంబించిన పద్ధతులనుగూర్చి నేడు భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ తమ అభిప్రాయాలను ప్రకటించారు

"ప్రపంచంలో సర్వసన్నిధితిని శాంతికి ఉన్ముఖంగా పయోజ్యం చేయడానికి రష్యా-చైనాలు అవలంబిస్తున్న ప్రనుతి విధానాన్ని ఇండియాలో మనమంతా హర్షిస్తున్నాం ఈ రెండు దేశాలు ప్రకటించిన ఈ సూతనవిధానంవల్ల ప్రపంచ పరిస్థితి కొంత బాగుపడిందనడంలో అనుమానం ఏమీ లేదు అయితే ఇది ఇట్లా ఎంతకాలం వుంటుంది అన్నది గూడా మనం చెప్పలేము ఏది ఏమైనా, మనం మాత్రం ఈ స్థితి మరింత బాగుపడేటట్లుగా కృషిచేయవలసివుంది" అని ఆయన అన్నారు.

పండిత జవహర్‌లాల్ నెహ్రూ నేడు ఇద్దుట ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, దేశవిదేశ పనుల్యలనుగూర్చి తమ వ్యాఖ్యానాన్ని ప్రకటించారు బాజాపు 110 విమానాలుపాటు పటేన ఈ తమ ఉపన్యాసంలో నెహ్రూ దక్షిణ ఆఫ్రికాలో నలాన్ డిసువలీతిని, ఖండించారు తూర్పు ఆఫ్రికాలో ప్రవర్తిల్లుతున్న సంఘటనలపట్ల ఆందోళనను వెల్లడించారు.

సుస్థిక్యవాదంవల్లగల్గే కష్టనష్టాలను గూర్చి ప్రజలను హెచ్చరిస్తూ ఆవ సంఘం, రామరాజ్యపరిషత్తు హిందూ మహాసభలకలిసి ప్రారంభించిన ఉద్యమాన్ని ఖండించారు. ఈ మూడువర్గాలవారి అసలుఆశయం కాశ్మీర్ సమస్యగాని, జమ్మూకాశ్మీరంగానీకాదు వీరి అసలుఆశయం భారత ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలనేనీ భారత ప్రభుత్వాన్ని కూలద్రోయాలనేనీ అని పండితి నెహ్రూ స్పష్టం చేశారు

తమ ఉపన్యాసాన్ని ముగిస్తూ నెహ్రూ కమ్యూనిటీ ప్రాజెక్టులను గూర్చిన ప్రసక్తి తెచ్చి, ఈ ప్రాజెక్టులపని మరుకు పాడుతున్నదని, దాదాపు 50 వేల, ఇట్టి ప్రాజెక్టులు అమలు జరిగిపోతున్నదని ఇప్పుడు ఇక మరో 40 ఇట్టి ప్రాజెక్టులలో పని ప్రారంభం చేయడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని నిశ్చయించేశారు

అంతేగాక ప్రభుత్వం భారతదేశపు ఆర్థికాభివృద్ధి కొరకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలుజరుపుతున్నదనీ, ఇవన్నీ ఫలితాలు ఇవ్వడానికి కొంతకాలం పట్టవచ్చునని ఆయన అన్నారు.

(3 వ పేజీ చూడుడు)

రాజకీయ బాధితులకు భూములు

ప్రభుత్వ విధానంలో మార్పేమీ లేదు

మద్రాసు, ఏప్రిల్ 14 "రాజకీయ బాధితులకు భూములిచ్చే సందర్భములో ప్రభుత్వంవారి భుక్తర్యులలో ఏవైనా మార్పులన్నాయనని అడగ్గా "అటువంటి నిర్ధారణ జరగలేదు" అని ముఖ్యమంత్రి ఇచ్చాళ విలేఖరులతో అన్నారు.

శాశ్వతపట్టాలు ఇవ్వబడిన రైతులకు ప్రభుత్వ భుక్తర్యు వర్తించదని మిస్టర్ జగన్ నుండి ప్రకటింపబడిన వార్తనుగురించి అడుగగా ముఖ్యమంత్రిపై సమాధానం ఇచ్చారు.

బళ్లారితాలూకా తగాదాపై కేంద్రప్రభుత్వ పరిశీలన

సరిహద్దుల నిర్ణయానికి కమిషన్‌ను నియమించే అవకాశం

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 బళ్లారిజిల్లాను మైసూరు సంస్థానం, ఆంధ్ర రాష్ట్రాల మధ్య విభాగించాలని నిర్ణయించడం ద్వారా భాషాధారక రాష్ట్రాలకు సంబంధించిన వాదప్రతివాదాలను కేంద్రప్రభుత్వమే రెచ్చగొట్టినట్లయింది తాత్కాలికంగా యీ దశలో కేంద్రప్రభుత్వానికే ఈ పరిస్థితి శిరోవేదనం కలిగించవచ్చు

కేంద్రమంత్రివర్గం రేపు సమావేశం కానున్నది ఇతర విషయాలతోపాటు బళ్లారితాలూకా భవితవ్య నిర్ణయ సమస్యకూడా రేపటి సమావేశంలో పరిశీలనకు రాగలదు మంత్రివర్గ సభ్యులు ఈ సమస్యగురించి జరుగనున్నదర్పలో పాల్గొనడానికి వీలుగా జనాభా లెక్కలనుబట్టి తెలిసిన వివరాలు వారికి సమర్పించేయబడగలవు,

ఈ విధంగా జనాభా లెక్కలాధారంగా చేపట్టబడిన విభజనలనుబట్టి బళ్లారి తాలూకా భవితవ్యం పరిష్కరించడానికి త్రయత్నించే సందర్భంలో పరిహరిస్తూ నిర్ణాయక సంఘం నియమించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించే అవకాశం వున్నదని అంటున్నారు.

ఇదంతా ఇందులో పరిశీలించదగ్గ విషయం ఏమిటంటే కేవలం ఒక్క ఎన్నికల్లోనే గాక మొత్తం భారతదేశంలోని ప్రాంతీయ సరిహద్దులన్నింటికి పరిశీలనకు కొన్ని సరిహద్దు నిర్ణాయక సంఘాలు నియమించడానికి భారత ప్రధాని ఇష్టపడగలరా? అనే విషయం.

అయా ప్రాంతాలకు సంబంధించిన జనే అయా సమస్యలలో ఎక్కువ భాగం పరిష్కరించుకొనడానికి కృషి చేయాలని ప్రధాని ఆదేశించి చెప్పుతూ వచ్చారు. అటువంటప్పుడు ఒక్క బళ్లారి తాలూకా భవితవ్యం నిర్ణయించడానికి సరిహద్దునిర్ణాయక సంఘం నియమించినట్లయితే మిగతా ద్విభాషా ప్రాంతాలన్నింటి భవితవ్య పరిశీలనకు కూడా సరిహద్దు నిర్ణాయక సంఘాలు నియమించవలసిన అవసరం మరింత ఎక్కువ కాగలదు

ప్రస్తుతానికి ఏటూ లేక మొత్తం రాజకీయ జాతావరణాన్ని అనేక విధాల కలతిపెడుతున్న అనేక సమస్యలను గురించి కేంద్ర మంత్రివర్గం రేపటి సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవలసి వుండగలదనే అభిప్రాయపడుతున్నది

విభజనసాధ్య కార్యదర్శి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 14: "బళ్లారి తాలూకాసంబంధించి కేంద్రప్రభుత్వం ఏమినిర్ణయం చేస్తుందో అని యీదురు చూస్తున్నాము అదిశీఘ్రంగా ప్రకటిస్తే ఇక్కడ పనిజరగడానికి కొంతప్రతిబంధకంగానే వుంటుంది" అని మద్రాసు ప్రభుత్వ విభజనశాఖాధ్యక్షుడు వెంకటేశ్వరన్ గారు నేడు పత్రికాప్రతినిధులకు చెప్పారు

కేంద్రప్రభుత్వం నియమించే ఉద్యోగి సంగతివిగూర్చి గూడా ఇంకా ఏమీకబురు తెలియలేదనీ, అతడార్థకాలం ఆలస్యమైనా ఫర్వాలేదనీ వెంకటేశ్వరన్ గారు అన్నారు.

నిజాం రాష్ట్రంగారి రాజకీయం ఎదురు చూస్తున్నామనీ, కాబినెట్ మిషన్ తోటే ఎల్లుండినుంచి విభజనసంఘ కార్యకలాపం ప్రారంభమవుతుందనీ వెంకటేశ్వరన్ గారు అన్నారు

జులైదాకా ఆగనవసరం లేదని నెహ్రూ అభిప్రాయం

శాసనసభ్యులసమావేశం,ఎప్పుడు ఎవరు జరపాలో ఇంకాతేలలేదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 ఆంధ్రరాష్ట్ర రాజధాని, హైకోర్టుల సమస్యను తేల్చుటకు యేపద్ధతి అవలంబించాలో భారతప్రభుత్వం యింకా ఒక నిశ్చయానికి వచ్చినట్లు లేదు

మద్రాసు శాసనసభలోని ఆంధ్రసభ్యులు సమావేశమై ఆంధ్రరాజధానిని ఎక్కడ పెట్టుకోనేది నిర్ణయించుకొని జులైలోగా తెలియపర్చాలని మాత్రమే మార్చి 25 వ తేదీన ప్రధానమంత్రి నెహ్రూ చేసిన ప్రకటనలో ఉన్నది అయితే, రాజధాని మద్రాసులో లేకుండా, హైకోర్టు అక్కడ ఉండడానికి ఆంధ్ర ప్రజలు ఒప్పుకోకపోవడంచేత, ప్రధానమంత్రి నెహ్రూ ప్రకటనలో, హైకోర్టు విషయం తరువాత తేల్చుకోవచ్చునని ఉన్నప్పటికీగూడా, ఆంధ్ర రాజధానికి స్థలం నిర్దేశించేటప్పుడే, అదే సమావేశంలో హైకోర్టు స్థలానాచోట ఉండాలని, ఆంధ్ర శాసనసభ్యులు నిర్ణయించవచ్చు

కాని, మద్రాసు శాసనసభలోని ఆంధ్ర సభ్యులను ఎవరు సమావేశపర్చాలో అన్న మీమాంస వచ్చినట్లు తెలుస్తున్నది యిది ప్రత్యేక విషయంగా భావించి, ఆంధ్ర శాసనసభ్యులను సమావేశ పరచవలసిందిగా శాసనసభా స్పీకరును అడుగవచ్చు కాని అది స్పీకరు నిర్వహించాల్సిన పనుల్లో ఒకటిగాదు. ఇకపోతే ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ పార్టీనాయకుడు సంజీవరెడ్డిగారి చే సమావేశం ఏర్పాటుచేయమని కోరవచ్చు అలా సంజీవరెడ్డిగారే సమావేశం ఏర్పాటు చేస్తే కమ్యూనిస్టేతర సభ్యులు హాజరై కమ్యూనిస్టులు సమావేశంలో పాల్గొనక పోవచ్చు అలాంటప్పుడు ఆసమావేశ అభిప్రాయం ఆంధ్రశాసనసభ్యుల నిర్ణయంగా భావించడానికి వీలుండదు.

జూలైదాకా ఆగవలసిన పనిలేదని తాళంగానే ఆంధ్ర శాసనసభ్యులు తమ అభిప్రాయములను తెలుపవచ్చు పని, ప్రధానమంత్రి నెహ్రూ భావిస్తున్నట్లు తెలుస్తున్నది కాని ఎలా అన్నదే అసలు సమస్య

బళ్లారితాలూకా మరొక సమస్య యూదురోజాల క్రితం కన్నడులతరపున ఒక రాయబారవర్గం ప్రధాన మంత్రిని కలుసుకొన్నారు. ఇవాళ ప్రజాభిప్రాయములో బళ్లారితాలూకా విషయం ఒక ప్రశ్నకు హోంశాఖ డిప్యూటీమంత్రి దాతార్ గారు సమాధానం చెబుతూ, బళ్లారి తాలూకాను ఆంధ్రలో చేర్చవద్దని కొందరు కన్నడులు విన్నవించారని తెలియజేశారు అయితే యీ విషయమై మార్చి 25 వ తేదీన ప్రధానమంత్రి నెహ్రూ చెప్పిన దానికిమించి తాజాగా చెప్పలేనని గూడా దాతార్ అన్నారు

బళ్లారి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ప్రభుత్వం గమనించిందా? బళ్లారి యిద్దు ప్రక్కల ప్రాంతం ఎక్కువ తెలుగు ప్రాంతమేనన్న సంగతి ప్రభుత్వానికి తెలుసా అనిగత్తి రఘురామయ్యగారు ప్రశ్న వేయగా యిది ప్రశ్నగాదని ప్రభుత్వానికి ఎదురుచూడకం యివ్వడంలా ఉన్నదని స్పీకరు త్రోసిపేశారు

ముండ్లూరి కంగప్ప నాయకత్వాన బళ్లారినుంచి వచ్చిన రాయబారవర్గాన్ని రేపు కలుసుకొనుటకు ప్రధాన మంత్రి నెహ్రూ అంగీకరించారు

కేంద్ర మంత్రివర్గం యీవాళ బళ్లారి తాలూకా భవిష్యత్తును గురించి చర్చిస్తున్నది

ఈలోగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు హోం మంత్రిని కలుసుకొని, బళ్లారి ఆంధ్రలో చేర్చవలసిన అవసరం వచ్చిన ఇబ్బందులను పండితరెడ్డిగారు, ప్రధాన మంత్రి నెహ్రూగారుగూడా కలుసుకోవచ్చునని తెలుస్తున్నది

ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల సరిహద్దుల విషయం యింకా తేల్చి చేయాలని పండితరెడ్డిగారు గట్టిగా చెబుతున్నారు

కాపనపల్లి పథ్యత్వానికి రాజీనామా యిచ్చి, బళ్లారి తాలూకా ఆంధ్రుల దళవాయిగా అన్న సమస్యపై మళ్ళీ పోటీ చేస్తానని కంగప్పగారు చెప్పినట్లు తెలుస్తున్నది. (పై పుట చూడుడు)

గౌరవ మెజిస్ట్రేట్ల అధికార విస్తరణ

మద్రాసు ఆర్థికశాఖమంత్రి అభిప్రాయాలు

మదురై, ఏప్రిల్ 13; హోదరరీ మెజిస్ట్రేట్ల అధికారాలను విస్తరించి క్లిష్ట వ్యాయశాస్త్ర విషయాలకు సంబంధించిన కేసులు తప్ప తక్కిన కేసులన్నీ వారి విచారణకు అప్పచెప్పవలసిన అభిప్రాయాన్ని మద్రాసు ఆర్థికశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు నేడు యిక్కడ వెల్లడించారు

హోదరరీ మెజిస్ట్రేటుకోర్టు హాలులో మంత్రి నేటి ఉదయం శ్రీ కే రాజగోపాలాచారి చిత్రపటమును ఆవిష్కరిస్తూ ఇలా అన్నారు 'గౌరవ మెజిస్ట్రేట్లకు స్థానిక పరిస్థితులు బాగా తెలిసివుంటవి కనుక పెద్ద కేసులు తప్ప తక్కిన అన్ని కేసులను వారికి అప్పజెప్పవచ్చు ఇందువల్ల మెజిస్ట్రేట్లు కోర్టులను నిర్వహించడానికి అయ్యేఖర్చు ప్రభుత్వానికి తప్పుతుంది కాని ఈ గౌరవ మెజిస్ట్రేట్లు అత్మహత్యగా సమీక్షకంగా తమ విధులు నిర్వర్తించి తమకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం ప్రజలకు కలిగిందంటే అదే చాలు"

కేంద్ర మంత్రివర్గం యీవాళ బళ్లారి తాలూకా భవిష్యత్తును గురించి చర్చిస్తున్నది

ఈలోగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు హోం మంత్రిని కలుసుకొని, బళ్లారి ఆంధ్రలో చేర్చవలసిన అవసరం వచ్చిన ఇబ్బందులను పండితరెడ్డిగారు, ప్రధాన మంత్రి నెహ్రూగారుగూడా కలుసుకోవచ్చునని తెలుస్తున్నది

ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల సరిహద్దుల విషయం యింకా తేల్చి చేయాలని పండితరెడ్డిగారు గట్టిగా చెబుతున్నారు

కాపనపల్లి పథ్యత్వానికి రాజీనామా యిచ్చి, బళ్లారి తాలూకా ఆంధ్రుల దళవాయిగా అన్న సమస్యపై మళ్ళీ పోటీ చేస్తానని కంగప్పగారు చెప్పినట్లు తెలుస్తున్నది. (పై పుట చూడుడు)

పెకింగ్‌కు కీలకపదార్థాల ఎగుమతి నిషేధం

సమితి తీర్మానాన్ని భారతదేశం ఆమోదించలేదని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 చైనాకు కీలకద్రవ్యాలను, పదార్థాలను ఎగుమతిచేయరాదని నిషేధిస్తూ సమితి 1951 మే 18 తారీఖున చేసిన తీర్మానాన్ని ఇండియా ఆమోదించలేదు. అదేకాక ఇండియావర్తకం, వ్యాపారం, వాణిజ్యాది విషయాలలో తనవిధానాన్ని మార్చుకోలేదు ఇతర దేశాలతో తన వ్యాపారాన్ని నిబంధించేటటువంటి ఎట్టివిషయాలను గాని ఇండియా అంగీకరించలేదు అని ప్రధాని పండిత నెహ్రూ నేడు పార్లమెంటులో ప్రకటించారు

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ప్రొఫెసర్ హీరేన్ ఎన్ ముఖర్జీ లేవనెత్తిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ నెహ్రూ ఈ సమాధానం ఇచ్చారు ప్రొఫెసర్ ముఖర్జీ తన ప్రశ్నలో చైనాతో చేస్తున్న వ్యాపారాన్ని నియమించడాన్ని గూర్చి బ్రిటన్ తాను చేయబడ్డ నిర్ణయాన్నిగూర్చి ఇండియా ప్రభుత్వంతో ఎట్టి సంప్రదింపులు జరుపుతున్నదీ? ఇండియా ప్రస్తుతం టిబెట్టుకు ఇనుము, ఉక్కు ఎగుమతులను నిషేధించింది దీనికి ఈ బ్రిటిష్ ప్రభుత్వం సంప్రదింపులకు ఏమన్నా సంబంధం వున్నదా? అని ప్రధానిని అడిగారు.

నెహ్రూ ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తూ చైనాతో వ్యాపారాన్ని నియమించడాన్నిగూర్చి బ్రిటన్‌తో ఇండియా ప్రభుత్వం ఎట్టి సంప్రదింపులు జరపలేదు, జరపడంలేదు పోతే టిబెట్టుకు ఏనో పదుకులు పోకుండా నిషేధింపబడినట్లు మీరు అంటున్నారు అనటంలో నేను మొదటివారిగా నేడు మీ పోటిపెంచే వింటున్నాను అని అన్నారు

టిబెట్టుకు తూపస్తువులను పోకుండా నిషేధించడాన్నిగూర్చి వాళ్ళేమీ తెలియదు రవాణా ఇబ్బందులను పురస్కరించుకొని ఈ ఎగుమతులు తగ్గుతూ వుండటంతప్ప ఇందులో మరో విశేషం ఏమీలేదు అందువల్ల ఎవ్వరు గాని, ఈ పంగతిని భయపడవలసిన అవసరంలేదనిగూడా నెహ్రూ ఈ సందర్భంలో వ్యక్తం చేశారు

బ్రిటిష్ కామన్సు సభలో కామన్ వెల్త్ సంబంధాల మంత్రి తాము ఈ విధంగా ఆలోచనను గూర్చి ఇండియా, పాకిస్తాన్‌లతో సంప్రతిస్తున్నట్లు చెప్పవలసినట్లు ఉటంకించి, ఆమాటల అర్థం ఏమిటని ప్రొఫెసర్ ముఖర్జీ నెహ్రూను ఇంకో ప్రశ్న వేశారు

ఇతరదేశాల ప్రభుత్వాల విషయం వారు తెలియదు గాని, భారత ప్రభుత్వానికి సంబంధించినంతవరకు, అట్టి సంప్రదింపులు ఏవీ జరగలేదు అయితే అడపాదడపా ఇటి విషయాలను బ్రిటిష్ ప్రభుత్వం ఏవో పత్రికా ప్రతినిధులకు మాత్రం పంపింది

బీహార్లో నిరుద్యోగం

కేంద్ర కార్మిక సలహా సంఘంలో చర్చ

పాట్నా, ఏప్రిల్ 12 సుదీర్ఘకాలం ఉత్పత్తిపాడించే కార్మికుల ఎత్తుగడలను గూర్చి విచారించడానికి కేంద్ర కార్మిక సలహాబోర్డువారు ఒక ఉప సంఘాన్ని నియమించారు. ఈ ఉపసంఘంలో 6 గురు సభ్యులు, ముగ్గురు యజమానుల ప్రతినిధులు, ముగ్గురు కార్మికుల ప్రతినిధులు.

ఈసభ బీహారు కార్మికశాఖామంత్రి శ్రీ అనుగ్రహనారాయణ్ సింగ్ అధ్యక్షతనిను జరిగింది సభివారు బీహారులో నిరుద్యోగం పార్టీవ నిరుద్యోగసమస్యనుగూర్చిగూడా చర్చించారు. ఈ సమస్య విషయమై సర్వతోముఖంగా విచారించి నిరుద్యోగ నివారణకు మార్గాలు సూచించడానికి ఒక కమిటీని నియమించడం అవసరమని అంగీకరించారు.

బీహారులో నిరుద్యోగం విషయమై చర్చ జరిగింది

ట్రాములను తిరిగి నడిపే విషయమై నేడే ప్రభుత్వ నిర్ణయం

రవాణా, కార్మికశాఖల మంత్రితో ప్రస్తుత పరిస్థితిపై ముఖ్యమంత్రి చర్చలు

మద్రాసు, ఏప్రిల్ 14: "ట్రాములు మళ్లీ నడిపే విషయాన్ని గూర్చి రేపు ముఖ్యాన్నం అడిగితే ఏమన్నా చెప్పగలను ప్రస్తుతం ఈ సందర్భంలో సంప్రతింపులు జరుపుతున్నాను" అని మద్రాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి దక్షవర్తి రాజగోపాలాచారిగారు ఇవాళ రవాణా మంత్రి డాక్టర్ యడిపి కృష్ణరావుగారితో గంటపైగా మాట్లాడిన మీదట పత్రికా ప్రతినిధులకు తెలియ చేశారు ట్రాములను ప్రభుత్వం వశంచేసుకోనే ప్రశ్న ఇంకా రాలేదని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ట్రాంవే సంస్థను ట్రాంబండ్లను ప్రభుత్వం వశంచేసుకోవలసిందిగా ప్రభుత్వానికి ఒకవిజ్ఞప్తి చేశారు.

రవాణామంత్రి అభిప్రాయం

"ట్రాములను నిలిపి వేసిన ఫలితముగ నగరములో ఏర్పడిన పరిస్థితిని గవర్నమెంటు ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు ఎదుర్కొని అయిప్రదముగ పరిష్కరిస్తున్నదని" పరిశీలనలుమంత్రి డాక్టరు కృష్ణారావుగారు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు మంత్రిగారు ఇల్లా అన్నారు.

"పూర్వం ట్రాములుతిరిగే మార్గములలో తగ్గ బస్సులను నడుపుతున్నందున ప్రయాణీకులకు ట్రాములులేని లోపం కనబడకుండా చేయగలిగినాము ఇవాళ నేను ఏర్పాట్లు చూచివచ్చాను పోరి, ప్రభాత్ టాకీస్ చూశాక చింతాద్రిపేటలలో తప్ప మిగిలిన చోట్ల ఎక్కడా బస్సుదొరకక ప్రయాణీకులు ఇబ్బందిపడ్డట్లు కనబడలేదు

బస్సులు ఎగువకే నిండిపోయి వస్తున్నాయని అక్కడ కాస్త కాస్త తెలియకేశారు. ప్రభుత్వం కేటగిరిండి ఈ పోట్లనుండి బస్సులను నడుపుటకు ఏర్పాట్లు చేస్తున్నది

"ఇప్పుడు శాశ్వతిక పరిష్కారమా? మాత్రమే చేస్తున్నాము. ట్రాములభవిష్యత్ గురించి నా కేమీ తెలియదు. ప్రజలకు ఎల్లాంటి ఇబ్బంది కలుగకుండా చూడటం నా విధి త్వరలో హైకోర్టుకు సెలవులు ఇస్తున్నందున రెండు మూడు నెలలతరవాత ఇబ్బంది అంత తీవ్రముగ వుండకపోవచ్చును ఆలోగ అవసరమైతే శాశ్వత ఏర్పాట్లు చేయుటకు వ్యవధి వుంటుంది"

"ట్రాములను నిలిపి వేయుటవలన పాడుగూడుగనుండి వచ్చే ప్రయాణీకులకు, కొత్తలుబజారునుండి 'కూరలు తెచ్చి అమ్మేవారికి ఉద్యోగులకు అన్నము చేరవేసేవారికి, ఇంకా కూడా కాలేజుగ గమ్యస్థానము చేరదలచిన వారికి ఇబ్బందిగ వుండవచ్చును. ముందు మేము ఉదయం పశ్చాలంలో గమ్యస్థానాలు చేరవలసినవారిని గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నాము తరువాతి పైన చెప్పిన వారి సౌకర్యంకూడ గమనించగలము"

ట్రాములుమూసివేసి సీజనుటిక్కెట్లు ఏర్పాట్లు బస్సులో చేస్తారా అని అడిగా ప్యాసులను తిరిగి యోగం చేసేవారికోసం వుండవనీ అదేగాక ప్రయాణీకులు తిక్కుపడగ వుంటే వారిని ఆకర్షించే నిమిత్తం ప్రత్యేక సౌకర్యాలు ఇవ్వవలసి వుంటుందనీ ఇప్పుడు అల్లాంటి అవకాశం ఏమీ కనబడుటలేదని మాడ్ డాక్టర్ కృష్ణారావుగారు చెప్పారు.

ఇవ్వాళ ఉదయం మూడు కేంద్రాలనుండి ట్రాక్టర్ కార్మికులు కలసి పనిచేయవల్సి వచ్చి మూడుగంటల అయినగా కంపెనీ అధికారులు వచ్చి ఏమీ లేదన్నారట అకస్మాత్తుగా కార్మికులు, రవాణా మంత్రిగారి ఇంటికివెళ్ళి తమ మూసివేత వలసిందిగా కోరారు. కాబట్టి తమకు చేరి సైమంతరవరకు పని చూసిందడానికి యత్నించేస్తామని మంత్రిగారు చెప్పగా పనిజరుగు ప్రశాంతంగా వెళ్లిపోయారు. 80 ఆటోలకు పెంచిన అమర్చి రేపటినుంచి ప్రయాణీకులకు ప్రభుత్వంవారు సిద్ధం చేస్తున్నారు

పారిశ్రామిక తగాదా అనబడుతున్నందు మద్రాసు ఎలెక్ట్రిక్ ట్రాము పర్సీసును "ప్రజాహిత సర్వీసుగ" పరిగణిస్తూ జోగడ చేసిన పత్రికర్యను మరో 6 నెలలపాటు పొడిగిస్తూ సమర్పణ పత్రిక్యా చేశారు.

రష్యా-బ్రిటన్ సంబంధాలపై మాలటాఫ్‌తో రాయబారి చర్చలు

లండన్ ఏప్రిల్ 13 శనివారంనాడు మాస్కోలోని బ్రిటిష్ రాయబారి ఎర్ అల్వారీ గాస్కాయిన్ రష్యా విదేశాంగమంత్రి మాలటోవ్‌ను కలుసుకొని ఉభయ దేశాలకు పరస్పరం సంబంధించిన సమస్యలను గురించి సమాలోచనలు జరిపినట్లూ, ఉభయుల మధ్య త్వరలోనే ముట్టి సమావేశాలు మరికొన్ని జరగనున్నట్లూ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది

రష్యన్ నాయకులు పాశ్చాత్య రాజ్యాలపట్ల ఇటీవల వ్యక్తీకరిస్తున్న సౌహార్దాన్ని అవకాశంగా తీసుకొని, తమ ఉభయులకు సంబంధించిన సమస్యలపై సమాధానం సాధించడానికి ప్రయత్నించవలసిందిగా బ్రిటిషు విదేశాంగ మంత్రి శ్రీ అన్థనీ ఈడన్ పర్ అల్వారీ గాస్కాయిన్‌కు (ఇటీవల ఆయన లండన్ పర్యటన సందర్భంలో) అభ్యర్థించినట్లు తెలుస్తున్నది గాస్కాయిన్ మాలటోవ్‌ల మధ్య జరగబోయే చర్చలు కేవలం బ్రిటన్ రష్యాలకు మాత్రమే సంబంధించిన సమస్యలకు పరిమితం అయినట్లు ప్రకటించడాన్ని బట్టి, ఆస్ట్రియా ఆర్మీ తగైరా సమస్యలను వారి సమావేశాలలో చొప్పుకోరని స్పష్టం అవుతున్నది.

జర్మనీకు అమెరికా అప్పు

వాషింగ్టన్ ఏప్రిల్ 13: పశ్చిమ అమెరికాకుంటి ముడి ఎత్తిన దిగుమతి చేసుకు నేందుకు వీలుగా 120 లక్షల డాలర్లను కొద్ది వాయిదా అప్పుకింద ఇవ్వటానికి అమెరికా ఎగుమతి దిగుమతుల బ్యాంకు నిశ్చయించింది

పాకిస్తాన్ మతతత్వ పునాదుల ఫలితంపై ప్రజల ఆశాభంగం

ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 పాకిస్తాన్ ప్రజానీకం ఇప్పుడు భారతదేశం కేసి స్నేహదృష్టులు జరపడం అంతకంతకు ఎక్కువవుతున్నదని ప్రధాని మంత్రి నెహ్రూ నేడిక్కడ అన్నారు

ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ ప్రధానమంత్రి ఇల్లా అన్నారు పాకిస్తాన్ పరిపాలకులు మతతత్వపునాదులు కూడుకొన్నట్టివైనందువల్ల ఫలితం ఏమిటో ఇటీవలి అంతర్గత సంఘటనలు చూపగా వారికిప్పుడు తెలిసివచ్చింది అదివారికి వచ్చినట్లులేదు ముస్లిం లీగ్ పాలనలో రాజ్యాంగాన్ని మార్చి అర్థం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారు తమకేవారికి మా దాపు రాజ్యాంగంవంటిది వుంటే అదేమం చాలా పరిమితం కలిగివుండేదన్న భావం కలగడంతో చాలామందిలో ఒకవిధమైన ఆశాభంగం కలిగిస్తోంది అక్కడ ఏమి జరుగుతుందో కాస్త తెలియదు.

ప్రయాణీకుల, సరుకులపైన ప్రయాణపు పన్ను విధింపుకు ఢిల్లీ ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: రైలుమీద గానీ సముద్రంమీద గానీ విమానాలమీదగానీ రవాణా అయే సరుకులమీదనూ, ప్రయాణీకుల మీదనూ 'ప్రయాణపు పన్ను' (పాసెంజర్ టాక్స్) విధించే విషయమై కేంద్ర ఆర్థిక శాఖ ప్రస్తుతం పరిశీలిస్తున్నదని ఆరోగ్య శాఖ ఉపమంత్రిణి పరిశీలకం చంద్రశేఖరన్ నేడు ఢిల్లీలో కొన్ని విలేకరులతో చెప్పారు.

స్థానిక ద్రవ్యవిధాన విచారణ సంఘం ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వ అధికారం కిందనున్న తాపీరిక్షాల్ పన్నులను రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచించింది ప్రస్తుతం అవి కేంద్ర అధికారాలకి లోబడినవే అయినప్పటికీ అవి రాష్ట్రాలకు చేరవలసినవి అందువల్ల ఆ విషయమై ప్రత్యేక దర్యా అవసరమే అయినప్పటికీ, ఆ పన్నుల విధింపుకు కారణమైన అధికారాన్ని గురించి ఒక నిర్ణయం చేయటం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదనీ మంత్రి తెలియజేశారు.

గంటలపంచాంగం

శ్రీ విజయ సం॥అధిక వైశాఖ శు॥ విదియ 1953 బుధ॥ ఏప్రిల్ 15 బుధవారం బుధి విదియ సా 7-54 భర సా 8 48 వర్జ్యం ఉ 7-32 ల 9-0 వు.

తదియ ఏప్రిల్ 16 గురువారం గురు తదియ సా 5-49 కృత్తిక సా 7-31 వర్జ్యం వ 8 9 ల 9-40 వు

ఆంధ్రపత్రిక

ఒకటేయని యెంచరించిన తరగని
యుత్సాహము కల గుణంబుతో గడిగి ప్ర
పోరులు నడపేయనుటకి కలగుబుగు
కలమరర్మకతనుం కెంజే (మహాకవిత్వము)

శ్రీ విజయ సం॥అధిక వైశాఖ శు॥ విదియ

బుధవారం

ట్రాంవే కంపెనీ చర్య

లాభాలను అనుభవించినట్లే నష్టాన్ని భరించడం ప్రతిపారిశ్రామిక సంస్థ జీవితంలోనూ ఎప్పుడో ఒకప్పుడు తప్పనిసరి అవుతుంది కేవలం లాభాలకు, అధికలాభాలకు అలవాటుపడిన పారిశ్రామికసంస్థ ఏదీ ఏమాత్రం నష్టాన్నీ భరించ లేదు. గతంలో వచ్చిన లాభాలు, వచ్చేనష్టంకంటే అధికంగానే వున్నా, తిరిగి లాభాన్ని పొందే అవకాశం లేనప్పుడు ఏ పారిశ్రామికసంస్థ, నష్టపడేవ్యాపారంపై పెట్టుబడి పెట్టదు కనుకనే దాదాపు అరవైసంవత్సరాలుగా నగరంలో ట్రాములను నడుపుతూ యుద్ధానంతరం ఒకటి రెండు సంవత్సరాల వరకూ కూడా లాభాన్ని పొందుతూవున్న మద్రాసు ట్రాంవే కంపెనీ, ఇటీవల మూసానికి సలభై, యాభై వేల రూపాయిలు నష్టంవస్తున్నదని మొన్న ఆదివారం నుంచీ ట్రాములను హఠాత్తుగా నిలిపివేసింది ఇందువల్ల, మద్రాసు పౌరులకు కల్గిన ఇబ్బందినిప్రభుత్వరవాణాశాఖ ఎక్కువ బస్సులను నడిపి కొంతివరకు తగ్గించింది ఆదివారం ఆగిపోయేవరకూ నగరంలో తిరుగుతూవున్నన్ని, ట్రాములకు సరిపోయేబస్సులను ప్రభుత్వం నడపకలిగినా రోజూ ట్రాములలో ప్రయాణంచేసే లక్షా ఇరవై అయిదువేలమంది ప్రయాణీకులందరికీ ప్రయాణ సౌకర్యం లభించదు రద్దీవేళలలో ట్రాము ప్రయాణం ఏమాత్రం సుఖప్రదంకాకపోయినా, ఆఫీసులకు వెళ్ళవలసిన ఉద్యోగులకూ, పాఠశాలలకు వెళ్ళవలసిన విద్యార్థులకు ట్రాములే శరణ్యం

ప్రభుత్వబస్సులలో ప్రయాణంచేసే ప్రయాణీకుల సంఖ్యకు ట్రాములలో ప్రయాణంచేసే ప్రయాణీకుల సంఖ్య దాదాపు రెట్టింపువున్నది ప్రభుత్వం బస్సులసంఖ్యను పెంచుతూ, ట్రిప్పులను హెచ్చించినా కొన్నాళ్లవరకూ, ట్రాములను నిలిపివేయడం వల్ల ఏర్పడిన అసాధారణ పరిస్థితులు తుడుచుబడవు ఏడాదికి అయిదారు లక్షల రూపాయిల నష్టం వస్తుంటే ఆ నష్టాన్ని భరించి ట్రాంవేకంపెనీ ట్రాములను నడిపాలని ఎవ్వరూ ఆశపడ్డజాలరు నాలుగు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ట్రాములను స్వాధీనం చేసుకొని ట్రాంవే కంపెనీని జాతీయం చేయాలనుకున్నప్పుడు ఈ పరిశ్రమ స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలించి విశాలమైన దృక్పథాన్ని చూపించింది ఆ విచారణ ఫలితంగా ఇది నష్టదాయకమైన వ్యవహారంగా తేలింది ఇది ప్రజాహితకర పరిశ్రమే అయినా ప్రభుత్వం నష్టదాయకమైన ఈ పరిశ్రమను జాతీయంచేసే ఆలోచనను విరమించింది ప్రభుత్వమే నష్టాన్ని మూటగట్టుకొనజేసిన ప్పుడు ప్రయివేటు కంపెనీ నిరంతరం నష్టాన్ని భరిస్తూ ఈపరిశ్రమను నిర్వహించకలుగుతుందా?

నష్టాన్ని భర్తీచేయడానికి రెండే రెండు మార్గాలున్నవి ఒకటి తిరిగి చార్జీలను పెంచుట, రెండవది నిర్వహణ ఖర్చులను తగ్గించుట పనివారి సంఖ్యను తగ్గించకనే, నిర్వహణఖర్చులను తగ్గింపవచ్చునని కార్మిక ప్రతినిధులు వాదిస్తున్నారు పనివారిని తగ్గించక నష్టాన్ని నివారించడం సాధ్యంగాదని కంపెనీ అధికారులు వాదిస్తున్నారు కంపెనీఆదాయంలో మూడింట రెండువంతులు కార్మికుల వేతనాలకే సరిపోతున్నదనీ 294 మంది పనివార్ని తగ్గించిన ఈ నష్టాన్ని చాలా వరకు తగ్గింపవచ్చునని కంపెనీ ప్రతినిధులు క్రిందటి సంవత్సరం సూచించారు సిబ్బంది తగ్గింపు విషయంలో కార్మిక, కంపెనీ ప్రతినిధులకు సమాధానం కుదరనందున ఈ వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించడం జరిగింది ట్రిబ్యునల్ 134 మంది పనివారి బర్తరఫ్‌కు మాత్రమే అనుమతించింది అంటే ఇంకా 160 మంది పనివార్ని తగ్గించిన గాని, కంపెనీని నడపడం సాధ్యంగాదనే వాదం అంతిమ హేతుకంగా కన్పించదు ట్రాంవేలో 1600 మంది పనివారుండగా 160 మంది భారమూతారా? 160 మందిని తగ్గించితే ఇప్పుడు వస్తున్న సలభై, యాభై వేల రూపాయిల నష్టం తగ్గిపోతుందా? ఈ ప్రశ్నలకు కంపెనీ ప్రతినిధి ప్రకటనగాని, కార్మిక సంఘ ప్రతినిధి ప్రకటనలుగాని తగిన సమాధానాలు నివ్వలేదు

అరుమాసాలుగా కంపెనీకి నష్టంవస్తున్నదనీ, ఖర్చులు తగ్గించవలసిన అవసరంవుందనీ కంపెనీ ప్రతినిధులు హెచ్చరిస్తుంటే ప్రభుత్వం ఈపరిణామాన్ని నివారించడానికి ఏం చేసింది? ప్రభుత్వ ఉపసంఘ విచారణ ఫలితంగా ట్రాంవే నష్టంతోకూడిన వ్యాపారమైనట్లు స్పష్టమైనదికదా! అలాంటప్పుడు నష్టంవస్తుందంటూ కంపెనీ చేసిన ప్రకటనలను ప్రభుత్వం విశ్వసించలేదని భావించుటకు వీలులేదు

ఖర్చులు తగ్గించే విషయంలోనూ, కంపెనీని నిర్వహించే విషయంలోనూ ప్రభుత్వంతో పూర్తిగా సహకరిస్తామంటూ కార్మిక ప్రతినిధులు పరిస్థితులు విషమించకపూర్వమే ముందుకువచ్చి యుండిన, ఈసమాధాన పరిస్థితి ఏర్పడియుండేదేమో గాదు కంపెనీ 1600 మంది పనివారికి, 1,25 000 ప్రయాణీకులకు సంబంధించిన ఇంత ప్రధాన విషయంలో అకస్మాత్తుగా ట్రాములను నిలిపివేయడం ఏ పరిస్థితులలోనూ సమర్థనీయం గాదు

ప్రభుత్వం ఏ దర్యాప్తీ సుకున్నా, ట్రాములను వెంటనే నడపడానికి ఉపయోగపడాలి ప్రస్తుతం ప్రభుత్వానికి బస్సులపై దాదాపు ఇరవై లక్షల రూపాయలు లాభంవస్తున్నది ట్రాములను జాతీయం చేసి, స్వయంగా నడిపినందువల్ల కంపెనీ తెల్పినట్లు నష్టం అయిదారు లక్షలలోటు ప్రారంభదశలో వచ్చినా, మొత్తం [illegible] దాదాపు 15 లక్షల రూపాయిలు మిగుల్తుంది కనుక ప్రభుత్వం వెంటనే ట్రాములను స్వాధీనం చేసుకొని పౌరులకు ప్రయాణ సౌకర్యాలను కల్పించడమే గాక దాదాపు 1600 మంది పనివారు నిరుద్యోగులు గాకుండా చూడాలి జాతీయం చేసిన వెంటనే నిర్వహణఖర్చులను తగ్గించడానికి గల అవకాశాలను పరిశీలించి బస్సురవాణావలెనే ట్రాం రవాణా కూడా లాభసాటి వ్యాపారం అయ్యేటట్లు చూడవచ్చును

యూరప్ రక్షణ

బకీ సైన్యం ఏర్పడాలని డుల్లెస్ సూచన

వాషింగ్టన్ ఏప్రిల్ 12 అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ ప్రజాప్రతినిధులసభ అప్రాప్రియేషన్స్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ యూరప్ రక్షణనిమిత్తం యూరోపియ దేశాలన్నీ తమ సైన్యాలను ఏకీకరించుకోవాలనీ, అట్లాంటిక్ యూరోపియన్సైన్యం త్వరలో అవతరించడానికి అన్ని రకాలుగా ప్రయత్నించాలనీ అమెరికా తన దృక్పథాన్ని విధిగా కొంత మార్చుకోవలసి వస్తుందనీ స్పష్టం చేశారు

ఇండోచైనా యుద్ధం తమకు ఒకగుదిబండగా తయారైందనీ, యూరోపియన రక్షణలో జర్మనీకి సమానంగా పాలుపంచుకోవడం తమకు సౌకర్యంగా వుంటుందనీ అంటున్నది అని ఆయన తెలియజేశారు

ఇండోచైనా: ఇక్కడ మిలిటరీ పరిస్థితి ఏమీ సంతృప్తికరంగా లేదు, అమెరికాప్రభుత్వం ఇండోచైనాలోని ఫ్రెంచి సైన్యాలకు ఇతోధికంగా తోడ్పడాలి

ఫార్మోజా: కమ్యూనిస్టుచైనాను చెరుకులో వుంచేనిమిత్తం ఫార్మోజాలోని జాతీయసైన్యాలను అమెరికా సర్వవిధాలా బలపరచాలి జాతీయ చైనా తనమీద ఏతిణాన్నైనా దండయాత్ర చేయవచ్చునన్న భయంతో కమ్యూనిస్టుచైనాను అట్టే వుంచాలి లేకపోతే అది కొరియాకు ఇండోచైనాకు యింకా అదనపుసైన్యాలను పంపించి అక్కడి యుద్ధాలను తీవ్రతరం చేయడానికి ప్రయత్నించవచ్చును.

గడచిన సంవత్సరం జాతీయచైనా సైన్యాలకు సుమారు పన్నెండు వేలమంది అయుధాలతో మూటికి 30 వంతులు గూడా సరఫరా చేయలేదు

మధ్య పన్నిహిత ప్రాచ్యాలు ఈ ప్రాంతాలలో అమెరికా మార్షల్ విధానాలను అవలంబించాలి ఇతోధికంగా వాటికి ధనసహాయం చేయాలి యిక్కడి స్థితిగతులు మనకు అంతికంతకు ప్రతికూలంగా పరిణమిస్తున్నాయి.

ఇరిలేన్ అరబ్ రాజ్యాలకు మధ్యశాంతిసామరస్యాలు ఏర్పడడం అవశ్యకం ఏప్రిల్ 23 వ తేదీన పారిస్‌లో జరిగే అట్లాంటిక్ కౌన్సిల్ సమావేశానికి తాను హాజరుకాగోరుతున్నానని, అక్కణ్ణించి తిరిగి మధ్య పన్నిహిత దూర ప్రాచ్య దేశాలు, ఇండియా-పాకిస్తాన్‌లు పర్యటించడానికి జయలు దేరుతానని ఆయన చెల్లడించారు

'దేశంలో నిరుద్యోగ సమస్య

ప్రభుత్వాందోళనపై పార్లమెంటులో కార్మిక మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: దేశంలో విద్యాధికులైన వారికి ఉద్యోగాలు దొరక్క వారిలో నిరుద్యోగం ప్రబలుతున్నందువల్ల భారతప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని ఈవిషయమై ఏమిచేస్తే బాగుంటుందో రాష్ట్ర ప్రభుత్వాలతో ఆలోచిస్తున్నదని కార్మిక మంత్రి శ్రీవి వి గిరి పార్లమెంటు రాష్ట్రసభలో శ్రీహెగ్ డి మధుర్ చేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ వ్యక్తంచేశారు

1952 డిశంబరు అంతంవాటికి ఈ నిరుద్యోగాన్ని వున్న లెక్కలప్రకారం 118884 మంది విద్యావంతులకు ఉద్యోగాలేర్పడ్డట్లు తేలుతున్నదని శ్రీగిరి తమసందర్శంలో చెల్లడి చేశారు ఇందులో 883 మంది రెండు మూడు డిగ్రీలు పుచ్చుకున్నవారు. 150 మంది డాక్టరు పరీక్ష ఇచ్చినవారు 14 వేల మంది గ్రాడ్యుయేట్లు 11901 మంది ఇంటర్ మీడియేట్ 92 వేల మంది మెట్రిక్యులేషన్ పరీక్షలు పాసయిన వారు ఎన్ సర్టిఫికేట్ లో రిజిస్టరు అయివున్నారు అఎస్ సర్టిఫికేట్ లోని లెక్కల ప్రకారమే ఈసంఖ్య తేల్చబడింది.

ప్రాంతీయభాషలకు ఏకలిపి ఏర్పాటుకు కృషి చేయాలి

భాషాసమితి బహుమతుల ప్రదానసభలో గవర్నరు శ్రీ ప్రకాశ సూచన

మద్రాసు, ఏప్రిల్ 12 "వివిధ భాషలకన్న వివిధ లిపులు జాతీయ సాంస్కృతికతకు అలవరుచుటకు అవరోధముగ వున్నాయని నా అభిప్రాయం కనుక భాషావేత్తలు పండితులు ప్రాంతీయ భాషలకు ఏకలిపిని ఏర్పాటు చేయుటకు పరిశ్రమచేసి పరిశోధించాలని పలహాయిస్తున్నాను అదిగాక ఒకరి భాషను మరొకరు నేర్చుకుంటూ స్వభాషను అభివృద్ధిచేసుకుంటూ పరభాషాభివృద్ధికి తోడ్పడాలి" అని మద్రాసు గవర్నరు అన్నారు

గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ నేటి సాయంత్రం తెలుగుభాష సమితి యాజమాన్యమున గోఖలే హాల్లో జరిగిన ఉత్తరాంధ్ర గ్రంథ రచయితలకు పారితోషిక ప్రదాన సభకు అధ్యక్షతవహించారు

1951-52 సం॥లో ఉత్తరాంధ్ర గ్రంథములగ నిరతిశయ (1) "కర్నాటక సంగీత పరిణామము అను గ్రంథమురచించిన శ్రీ ఎ వి నరసింహాచార్యులుగారు (2) "చిత్ర జగతి" అనే గ్రంథము రచించిన శ్రీ డి వి ఎ ఆచార్య (3) 'వినియోగ కరసాయనము' అని వ్రాసిన శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగార్లు పారితోషికములను స్వీకరించారు.

1948 లో ప్రారంభమైన ఈస్కీము క్రమపరించి అరు ఉత్తరాంధ్ర గ్రంథములకు పారితోషికములు ఇచ్చుటకు నిశ్చయించామ్మా ఈసంవత్సరం "భారతీయ శిల్ప, చిత్రకళా చరిత్రకు ఆహారములు-సహజము-కృత్రిమము" అనే విషయాల గురించి పుస్తకములు రాసినందున వంశరీకి పారితోషికము లివ్వబడినవి

కార్యక్రమము గిడుగు పోతరాజు ప్రార్థనతో ప్రారంభమైంది

కార్యదర్శి శ్రీ మాటూరి సత్యనారాయణగారు గవర్నరుకు సదస్యులకు స్వాగతమిస్తూ తెలుగు భాషాసమితి చేయుచున్న పనిని వివరించారు.

"ఈ సమితి అయిదు సంవత్సరములనుండి తెలుగులో విజ్ఞాన సర్వస్వము అల్పధరకే పరిశోధనకాకుండా ప్రజలందరికీ కొనలేని విజ్ఞానమును సేకరించి అందజేయుటకు కృషి చేస్తున్నది తెలుగుదేశము ఎంత గొప్పదేశమైనదాని సంస్కృతిని గమనించినవారికి తెలుస్తున్నది అటువంటిదేశము, హిందూదేశములో 10 వ వంతు విస్తీర్ణముగల దేశము అయిదురాజ్యాల మధ్య విభజింపబడివుంది ఈ దేశములలో వుండే తెలుగుప్రజలకు కొనలేని విజ్ఞానసౌకర్యములు కలుగచేయుటకు ఈ సమితి ఏర్పడింది. ఈ సమితి కార్యక్రమమును ప్రోత్సహించి నడపరాను ప్రభుత్వమువారు ప్రతి సంవత్సరం కొన్ని పారితోషికములు ఇవ్వటంలేదు ఏర్పాటు చేశారు. 500 ల విలువగల పారితోషికము అను పుస్తకములకు ఇచ్చుటకు ఏర్పాటుచేశారు అవిధముగ తెలుగు భాషా సమితివారు ప్రతిసంవత్సరం ఉత్తమ పుస్తకములను నిర్ణయించి వారికి ఈ బహుమతులను అందజేస్తున్నారు" అని సత్యనారాయణగారు చెప్పారు. ఈ విషయాన్ని గవర్నరుగారికి అర్థమయ్యేందుకు శ్రీ సత్యనారాయణగారు హిందీలోకూడ చెప్పారు

డాక్టర్ గిడుగు వేంకటపతిగారు గవర్నరుకు అభినందనపత్రము సమర్పించి ఇల్లా అన్నారు "మద్రాసు ప్రభుత్వం ప్రాంతీయ భాషలలో 12 గ్రూపులుగ విభజింపబడిన విషయాలలో ప్రాసిన ఉత్తమ గ్రంథములకు 500 లు పారితోషికము ఇచ్చే పద్ధతిని 1947 డిసెంబరు 9 వ తేదీన ఏర్పాటుచేసింది మొదట్లో ఈస్కీము రెండు సంవత్సరములకేనని ఉద్దేశించినామరో రెండు సంవత్సరములకు పొంచి యున్నారు తెలుగు గ్రంథాలలో ఉత్తమమైన గ్రంథాలను నిర్ణయించి బహుమతులిచ్చే కార్యమును ప్రభుత్వం 1948 లో తెలుగు భాషాసమితికి అప్పగించింది ఈ సంవత్సరం 6 విషయాలను ప్రకటిస్తే 4 గింటికి మాత్రమే పుస్తకాలు వచ్చాయి వెనకటి సంవత్సరాల్లోకూడ అల్లాగే "కాగ్జ యుగములో భారతదేశంలో పాంథిక జీవితం గురించి"పుస్తకమురాలేదు ఈ పారితోషికముల ఏర్పాటు రచయితలకు కొంతివరకు ప్రోత్సాహంగ వుంది సమితి విజ్ఞానసర్వస్వ ప్రచురణకేగాక సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటున్నది 1951 మార్చిలో ఢిల్లీలో జరిగిన అఖిల సంస్కృతి మహాసభలో పాల్గొన్నది ప్రదర్శనము సందర్శనము జరిగిన "తెలుగు భాషా పదిన్నూ" అక్షరణీయమైన పలువుర ప్రశంసలందుకుంది 1952-53 లో జరిగిన అనేక జైజ్ఞానిక మహాసభలలో కూడ సమితి పాల్గొన్నది

తెలుగు విజ్ఞాన సర్వస్వం పని వివిధ దశలలో వుంది చరిత్ర-రాజకీయముల సంపుటి ముద్రణ ఇప్పుడే ప్రారంభమైంది భౌతిక శాస్త్రము రసాయనిక శాస్త్ర సంపుటి రెండు నెలల్లో అచ్చుకు పడుతుంది "ఆంధ్ర" సంపుటి సంగ్రహణము జరుగుతోంది భూగోళము శాస్త్రము, వర్తక శాస్త్ర సంపుటులకు పని ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తూంది"

పారీవారసం॥ములు లక్ష రూపాయలు ఇచ్చి సహాయము చేసిన మద్రాసు ప్రభుత్వమువకు ఇతర దాతలకు, విశ్వ విద్యాలయములో రెండు గదులు ఇచ్చిన విశ్వ విద్యాలయాధికారులకు డా॥ సీతాపతిగారు కృతజ్ఞతా తెలిపారు

క్రియుతులు చెడవాడ గోపాల్ రెడ్డి రామకృష్ణరాజు, గ్రామాదిరణమంత్రి శ్రీ ఎట్టాబ్రి రామారావు పరిశ్రమలమంత్రి డా॥ కృష్ణారావు ప్రభృతులు పంపిన శుభాకాంక్షలను సమితి కార్యదర్శి చదివిన తరవాత శ్రీ మలంపల్లి సోమశేఖర శర్మగారు పారితోషికపు ప్రతి గ్రహీతలను పరిచయము చేస్తుండగా గవర్నరుగారు బహుమతుల ప్రదానం చేశారు

అధ్యక్షోపన్యాసం

గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ అధ్యక్షోపన్యాసంలో ఇల్లా అన్నారు - ఈ హాల్లో పథిను ఏర్పాటు చేసి నన్ను అధ్యక్షుణ్ణి కమని పిలిచినందుకు ఎంతయు కృతజ్ఞుడను కారణము ఈ హాల్లోకి రాగానే నాకు అతీతార్యస్మృతులు జ్ఞాపకం వస్తాయి మహామహులాంటి వీపింటు జాతీయ పోరాటంలో ఆమె పాత్ర జ్ఞాపకం వస్తుంది ఇక్కడివున్న చిత్రాలు కూడ అనేక మంచి, చెడుసలను జ్ఞాపకానికి తెస్తాయి ఉత్తమ గ్రంథములను రచించిన వారికి బహుమతులిచ్చి సమితి మంచిపని చేస్తున్నది అది పంపత్సరములనుండి పని చేస్తున్న ఈ సమితి మంచిపేరు తెచ్చుకున్నది ప్రభుత్వం వారు చేసిన పనిని మెచ్చుకున్నందుకు నాకు చాల సంతోషంగ వుంది అందులో ఆంధ్రులనుండే ఆ ప్రశంస వస్తుంటే మరీ ఆనందంగ వుంది ఈ రోజుల్లో ప్రభుత్వం చేసే పనిని ప్రశంసించటం అరుదు ఇటీవల దిన పత్రికలలో చూస్తే ఈ ప్రాంతంలో అంతర్యుద్ధం జరుగుతోందా అని పించేటట్లు వుంది మన దేశంలో ఎన్ని జాతులు, ఎన్ని భాషలువున్నా ఏకత్వం వుంటూ నేవుంది ఆ ఏకత్వమునకు భంగం లేకుండా చూడాలి భాషా సమస్య క్లిష్టమైనదే అందులో సందేహం ఏమీలేదు కాని ప్రపంచజ్ఞానంతో చూస్తే పరిష్కారం అసాధ్యం కాదు శ్రీ సత్యనారాయణ ఏ భాషనైనా అవలీలగ మాట్లాడగలిగే విచిత్రమైన మనిషిగ వున్నాడు నాకు అది సాధ్యంకాదు రెండోక్లాసుగ అక్కడ గవర్నరుగ వుంటున్నా తెలుగు తమిళం నేర్చుకోవలేక పోయాను రాజ్ భవనములో కూర్చుకుని ఇంగ్లీషు మాట్లాడుతాను. పని జరిగి పోతున్నంతవరకు ఇంకోభాష నేర్చుకోవాలని పట్టుపట్టాలం వుండదు ఇంగ్లీషు వున్నంతకాలం ఇంకోభాష నేర్చుకోవాలని పట్టుపట్టాలం వుండదు ఒకరిభాష నొకరు నేర్చుకొని వారివారి భాషలను అభివృద్ధి చేయాలి రచయితలకు నగదులో పారితోషికము ఇవ్వడం కూడుంది మన దేశంలో రచయితలు పేదవారుగ వుంటారు ప్రచురణ కర్తలు కూడ వారితో సరిగా న్యాయంగ వ్యవహరించరు కనుక నేను ఈ విషయమై భాషావేత్తలు లక్ష్మీకి స్పందించాలని అందులకు రచయితలు జీవనం కడుపటమే దుర్లభంగ వుంటుంది విజ్ఞాన ప్రదానము ఎడల ప్రజలు తమ బాధ్యతను మరవేర్పని ఎడల దేశమునకు పురోభివృద్ధి వుండదు ప్రభుత్వం వారితోపాటు పారితోషికములు ఏర్పాటుచేసి మార్గదర్శిగ వుంది బహుమతులుపొందిన రచయితలను ఈ సమయంలో అభినందిస్తున్నాను అప్పుడే కొందరు తమ పుస్తకాలను అచ్చువేశారు. దాని క్రిందవారికి చాలా ఖర్చుఅయివుంటుంది విజ్ఞాన సర్వస్వం పని చురుకుగ జరిగిపోతున్నదని తెలుగువారందరికీ వుంది ప్రాంతీయ భాషాభిమానులకు కూడ ఇంగ్లీషు ఎడల మమకారం తగ్గలేదు ఇంతకుముందు నేనెరిగిన వారు అనేక పాంతీక పదాలకు ఇంగ్లీషు చేవాడారు. పాంతీక పదాలను ఏర్పాటు చేసుకోవాలి మనం సర్వజనామోదముగ వాటికి ఇంగ్లీషు మాటలు నిరిగిన ప్రచారంలో వున్నా అవి అంతర్జాతీయ పదాలుకావు ఇంగ్లీషు మాటలకు గ్రీకు, లాటిన్ మూలముగ తీసుకుంటారు అల్లాగే మాటలను గ్రహించేటప్పుడు ఎక్కడి నుండి తీసుకుంటున్నామో తెలుసుకోవలసివుంది సంస్కృతములో మనకు కావలసిన పదాలు వున్నాయి వానిని సంగ్రహించుటకు పండితులు, భాషా వేత్తలు పూనుకోవలసివుంటుంది అదీగాక భాషకంటే లిపి ప్రధానమని నా అభిప్రాయం మాట్లాడుతుంటే ఒకరి మాటను ఒకరు కొంతవరకు అర్థం చేసుకోవచ్చును కాని లిపి అల్లాగాదు ఏకత్వమునకు ఏకలిపివుండుట చాల అవసరమని నా అభిప్రాయం భాష ఒకటైనా లిపి రేడాకలవ ఉత్తర ప్రదేశ్‌లో చాల చిక్కుగ వుంది కనుక ఈ విషయమై భాషావేత్తలు కృషి చేయగలరని ఆశిస్తున్నాను

ఇంగ్లీషులోనూ అయిపోయినా ...

స్వదేశానికి శ్రీమతి పండిట్ ప్రయాణము

జీవిత శేషమును దేశసేవకు అర్పణంచేయ శ్రీమతి పండిట్ వాంఛ

ఐక్యరాజ్య సమితి ఏప్రిల్ 12 ఐక్యరాజ్యసమితి పెపింబరు సమావేశానికి పేను కన్నే అవకాశంలేదు నా జీవిత శేషమును భారతి దేశంలో భారతదేశ సేవకు అర్పణచేయ గోరుతున్నాను' అని భారతి రాయబార వర్గాధ్యక్షురాలు శ్రీ మతి విజయలక్ష్మి పండిట్ నేడు యిక్కడ ప్రకటించింది

ఈమె విమానంలో న్యూఢిల్లీకి బయలు దేరి వెళ్ళిపోతున్నది ఇకముందు మీరేమి చేయదలుస్తున్నారు? అని అడిగినా ఆమె యిలా అన్నది "దేశంలో నే వుండాలని నేను వాంఛిస్తున్నాను విదేశాల్లో నేను చేయగలిగినదంతా ఈ 7 ఏండ్లలో చేశాను భారతదేశ విధానమును ఖండాలవారికి, ముఖ్యంగా అమెరికా వారికి వ్యాఖ్యానించి చెప్పడం వల్ల నాకు స్వకీయంగా చాలా మేలు కలిగింది దేశాభివృద్ధికి తోడ్పడడానికి నాకు అవకాశం మిస్తారని ఆశిస్తున్నాను

"ఐక్యరాజ్య సమితి లాంటి సమావేశ అధ్యక్షురాలి విషయమై భారతదేశం శ్రద్ధ వహిస్తుంది భారతదేశ సమస్యలు పరిష్కారం ప్రపంచ సమస్యల పరిష్కారానికి చాలా తరచు తోడ్పడుతుంది"

శ్రీ మతి పండిట్ లండను నుండి విమానంలో సరాసరి ఢిల్లీ వెళ్లుతుంది

పాకిస్తాన్ మధ్య ప్రాచ్యాల సహకారం

పెంపొందచేసే ప్రయత్నాలు

కరాచీ, ఏప్రిల్ 12 పాకిస్తాను, మధ్యప్రాచ్యమూ సైనిక సహకారం విషయంలో ముఖ్యత గన్నిహితం కాగలదని పాకిస్తాన్ ప్రభుత్వవర్గాలు ఈ రాత్రి అన్నాయి. ఈ విధమైన సహకారం మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థ కంటే దానికి దేనికీ సంబంధించి వుండదనీ, దానిలక్ష్యం ప్రాంతీయ రక్షణ ఏర్పాట్లను బలపరచి తరంచేసుకోవడమే మొత్తంమీద క్షేమకరత్వం పొందించుకోవడమేనని వారన్నారు

తాజాగా సైనిక ప్రతినిధివర్గం ఒకటి ఇటీవల పాకిస్తానుకు వచ్చివెళ్ళింది ఈ సెలాఖరున ఇరాన్ విదేశ వ్యవహార మంత్రి పాకిస్తాన్లకు వస్తారని అన్నారు. వస్తారా సైనికోద్యోగులు కూడా ఇక్కడికి రావడం పొందేందుకు కాకుండా. ఇప్పటికే వస్తారని, కాకపోతే ఇరాన్ ప్రధాని పాకిస్తాన్ పర్యటనకు వచ్చినప్పుడు వస్తారని అనుకుంటున్నారు. ఇటీవలే ముగ్గురు ఉద్యోగులు 17 రోజు కిటికీలలో 18 జూలాలు కలిగి తుంగిచుకొని వెళ్ళారు.

దిగుమతి సుంకాలను ముదరాబచ్చే ఏర్పాట్లు

పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకొని, ఎగుమతి కోసం తయారుచేస్తున్న వస్తువుల్లో వినియోగించే నూలుబట్టలమీద దిగుమతి పన్ను విషయంలో ముదరా ఇవ్వడానికి గాను కేంద్రప్రభుత్వానికి అధికారాన్ని సంక్రమింపజేసేందుకు వీలుగా ఆర్థికమంత్రి దేశ్‌ముఖ్ నేడు పార్లమెంటు ప్రజాసభలో ఒకబిల్లును ప్రతిపాదించారు భారతదేశం ఎగుమతి వ్యాపారాభివృద్ధి పెంపు జరింపచేయడానికి ఈ ప్రయత్నం జరుగుతున్నది

యుద్ధకాలంలో వశమైన జపాన్ ఫాక్టరీలు

టోక్యో ఏప్రిల్ 18 యుద్ధ సమయంలో శత్రు ఆస్తులుగా పరిగణింపబడి స్వాధీనం చేసుకోబడ్డ మూడు జపాన్ మూలు ఫాక్టరీలను, ఒక ఫాక్టరీ స్థలాన్నీ తిరిగి ఇచ్చి వేయటానికి పాకిస్తాన్ నిశ్చయించినదని జపాన్ విదేశాంగకార్యాలయం నేడు వెల్లడించింది

ఇప్పటికే ఇంగ్లీషు ప్రమాణం చాలవసరమైంది ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం ఎక్కువ అవుతుంది తెలుగు భాషాసమితి మంచిసేవచేస్తున్నది పాపిత్యమను పనుక్రమముగ పెంపొందుటకు కృషిజరగాలి స్వభాషను వృద్ధిచేసుకుంటూ పరభాషలను నేర్చుకోవాలి

సంస్కృతి అంటేబాటాటం నృత్యం కాదు మానవులకు పశువులకు తేడా చూపేది సంస్కృతి ఇందులోపడబడి నీతి కూడ ఇమిడివుంది కనక సాంఘిక సంస్కృతిని కూడ వృద్ధిచేసే విషయమై కృషి జరగాలని: గవర్నరుగారు అన్నారు

పారితోషిక ప్రతిగ్రహీతుల తరపున శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ శ్రీహరి ఆదిశేషుగార్లు ప్రత్యుత్తరము ఇచ్చి ప్రభుత్వమువకు, తెలుగు భాషాసమితిని రచయితలను ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞత తెలిపారు

జాతీయగీత గానముతో కార్యక్రమం ముగిసింది.

ప్రజానీకానికి గృహసౌకర్యములు కల్పించే సమస్య ప్రాముఖ్యము

భవన పరిశోధన సంస్థను ప్రారంభిస్తూ మౌలానా అజాద్ ఉద్బోధ

రూర్కీ, ఏప్రిల్ 12 "పట్టణవాసులకు మంచియిళ్లు గ్రామస్థులకు పారిశ్రామిక కార్మికులకు తక్కువ ఖర్చుతో దొక్కువకాలం నిలిచేసుఖదాయకమైన యిళ్లుకట్టించే సమస్య అతి ముఖ్యమైనది ఈ సంస్థ ఈ జాతీయసమస్యా పరిష్కారానికి భాగాతోడ్పడుతుందని ఆశిస్తున్నాను' అని విద్య సహజ సంస్కృతి శాఖలమంత్రి మౌలానా అజాద్ ఈవారే యిక్కడి కేంద్రభవన పరిశోధన సంస్థ ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్బోధించారు

కాశ్మీరు వారిశ్రామిక పరిశోధన సంఘ వారి మొదటి పంచవర్షప్రణాళికలో 11 జాతీయ పరిశోధనాలయాల సాధనకు యేర్పాటుకలదు ఇందులో ఎదింటిని యిదివరకే స్థాపించారు ఇది పదకొండవది

ఈ జాతీయ పరిశోధనాలయాల స్థాపనతో భారతి పారిశ్రామికాభివృద్ధి దిశలో నూతనశకం ఆరంభమవుతున్నదని, భారత పారిశ్రామికాభివృద్ధి శాస్త్రజ్ఞానమును, టెక్నాలజీని వినియోగపరచడానికి యిది క్రమబద్ధమైన మొదటియత్నమని చెప్పతూ మౌలానా అజాద్ ఇలా అన్నారు: "ప్రాచీనభారత శిల్పవైభవము జగత్ ప్రసిద్ధమే. కాని ఈ కాలపు భవన నిర్మాణాభివృద్ధి పూర్వకాల శిల్ప నైపుణ్యమును ప్రదర్శించడంలేదు మనదేశంలో పూర్వకాలంలో నిర్మించబడిన భవనాలు గర్వకారణంగా వున్నాయి కాని యిప్పటి భవనాలు ఆ ప్రమాణమును అందుకోలేకపోతున్నాయి. ప్రజలకు ఉత్తమ గృహవసతులు కల్పించడం దేశాన్ని యెదుర్కొంటున్న అతి ముఖ్య సమస్యలలో ఒకటి

'ఇట్టి సంస్థలు నిరాటంకాభివృద్ధి సమస్యలు అన్నిదేశాలకు సమానమే అయినప్పటికీ భారతదేశానికి విలక్షణమైన సమస్యలు కొన్నివున్నవి ఉష్ణదేశాల్లో పొదుపుగా వుండేటట్లు మంచియిళ్లు నిర్మాణమునుగూర్చి, నేలను ధృఢంచేయడాన్నిగూర్చి జీవితవస్తువుల బాడకడమును గూర్చి, పారిశ్రామిక అవశేషములు వినియోగమునుగూర్చి తక్కువ ఆదాయంలవారికి మంచియిళ్ళు కట్టించడాన్నిగూర్చి ఈ సంస్థ ప్రత్యేక శ్రద్

ఆంధ్రాభ్యుదయానికి ప్రజలు నాయకులు కలిసి పనిచెయ్యాలి

భీమవరంలో మంత్రి పట్టాభి రామారావుగారి ఉద్బోధ

భీమవరం, ఏప్రిల్ 12:"విభజన కార్యక్రమం చురుగ్గా జరుగుతున్నది కనుక అత్యవసరమైన పనులకు తప్ప మామూలు ప్రణాళికల విషయంలో ఈ పురపాలకసంఘం వారు ప్రభుత్వసహాయం అపేక్షించరాదు ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాతనైనా సాయకులు, తదితరులుకలిసి, పంచవర్షాభ్యుదయ ప్రణాళిక ననుసరించి పురపాలక సంఘాలు అమలుజరుపవలసిన కార్యక్రమములుకూడా నిర్ణయించుకొని ఆంధ్రరాష్ట్రాభ్యుదయానికి కృషిచెయ్యాలి" అని మంత్రి ఎన్ బి పి పట్టాభి రామారావుగారు భీమవరం పురపాలక సంఘంవారు సమర్పించిన పౌరసమ్మానానికి సమాధానంగా అన్నారు

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ఎ కాపినీడు, పశ్చిమగోదావరిజిల్లా కలెక్టరు జి వెంకటస్వామినాయుడు ప్రభృతులు పాలంట విన్న పుదయం మంత్రిపట్టాభిరామారావుగారు ఇక్కడికివచ్చారు

ఆంధ్రరాష్ట్రాభ్యుదయ సిద్ధికి కాంగ్రెసుసేవకులు తమ విభేదాలన్నింటిని విస్మరించి కృషిచెయ్యాలని కాంగ్రెసుసేవకులు సమావేశంలో మంత్రి పట్టాభిరామారావుగారన్నారు ఇక్కడజరిగిన సమావేశానికి ఎ కాపినీడుగారు అధ్యక్షులైహించారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులు శ్రీకనుమూరి కృష్ణంరాజు, తిరుపతిరాజుగారలు మంత్రికి స్వాగతం చెప్పారు విజయమైన సేవకులను ఎన్నుకొనడంద్వారా కాంగ్రెసుపార్టీ ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్రాన్ని పటిష్టం చెయ్యడానికి కృషిచెయ్యమనిమీరుడా మంత్రి పట్టాభిరామారావుగారు కాంగ్రెసు సేవకుల నుద్బోధించారు

మంత్రి తన పంట వచ్చిన వారితో సహా మూడు పాలలనుంచి అవ్వసులుగా వున్న మద్రాసు కాపన సభ్యులు డి. నారాయణరాజుగారి ఇంటికివెళ్ళి ఆయనను చూచివచ్చారు.

తదనంతరం మంత్రి పట్టాభిరామారావుగారు సానిక న్యాయవాదుల సంఘ కార్యాలయానికి వెళ్ళారు న్యాయవాదులసంఘం అధ్యక్షు కార్యదర్శులు జి వెంకయ్య నాయుడు ఎన్ సుబ్బేశ్వరరావుగారలు మంత్రికి స్వాగతం చెప్పారు ఆంధ్రరాష్ట్రాభివృద్ధికి తగిన మంచి ప్రణాళికను తయారుచెయ్యడానికి న్యాయవాదులు కృషి చెయ్యాలని మంత్రి అక్కడ ప్రసంగిస్తూ అన్నారు సుస్థిరాంధ్ర ప్రభుత్వం నెలకొనడానికి ప్రజాస్వాసుక ఎన్నికలన్నీ కలిసి పని చెయ్యాలని ఆ కార్యక్రమంలో ప్రజలు న్యాయకులతో సహకరించాలని కూడా మంత్రి ఆసయా వేళలో అన్నారు

పౌర సమ్మానం

